
చిన్న మల్లారెడ్డిలోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


తొలిసారి ఓటు వేసి.. వేలికి సిరాను చూపిస్తున్న యువతి

# ఓటెత్తారు..


బిచ్కుందలో వృద్ధురాలిని ఓటేసేందుకు బూత్‌లోకి ఎత్తుకొని తీసుకెళ్తున్న సహాయకుడు


కామారెడ్డిలో ఓటు వేసేందుకు దివ్యాంగుడిని వీల్ చైర్‌లో తీసుకువస్తున్న సహాయకులు

- జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- ఉత్సాహంగా ఓటేసిన కొత్త ఓటర్లు
- ఆదర్శ బూత్‌లు.. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు
- ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు

**అసెంబ్లీ ఎన్నికల పోలింగ్** జిల్లాలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. యువత, వృద్ధులు, దివ్యాంగులతోపాటు కొత్తగా ఓటుహక్కును నమోదు చేసుకున్న వారు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలవారు ఓటేసేందుకు ముందుండడం విశేషం. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం అధికారులు వీల్‌చైర్లు, వాహనాలు తదితర సదుపాయాలు కల్పించారు. ఆదర్శ పోలింగ్ కేంద్రాలతోపాటు మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా బూత్‌లను ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులు తమ ఓటుహక్కును వినియోగించుకొని స్ఫూర్తి చాటారు. కొన్ని కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరగా.. ఓటు వేసేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది. సాయంత్రం ఐదు గంటల వరకు క్యూలో ఉన్న ప్రతిఒక్కరికీ అధికారులు ఓటు వేసేందుకు అనుమతిచ్చారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎస్పీ సింధూశర్మ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

- నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 30



వేల్పూర్ మండలకేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న బాల్కొండ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి, కుటుంబ సభ్యులు


ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి హైస్కూల్ బూత్‌లో ఓటువేసిన ఆర్మూర్ అభ్యర్థి జీవన్‌రెడ్డి, ఆయన సతీమణి, కూతుళ్లు


కుటుంబ సభ్యులతో కలిసి సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ఓటు వేసిన నిజామాబాద్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


బోధన్ పట్టణం శక్కర్‌నగర్ ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి షకీల్, ఆయన భార్య ఫాతిమా, కూతుళ్లు


నిజామాబాద్‌లో ఓటు వేసిన అర్బన్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా, ఆయన సోదరుడు మహేశ్ బిగాల


మాక్లూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న నిజామాబాద్ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, కుటుంబ సభ్యులు


దేవునిపల్లిలో ఏర్పాటుచేసిన ఆదర్శ పోలింగ్ బూత్




కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో ఓటు హక్కును వినియోగించుకున్న టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు సుమిత్రానంద్



కామారెడ్డిలో ఓటు వేస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్


కామారెడ్డిలో ఓటు వేసిన ఎస్పీ సింధూ శర్మ


కామారెడ్డిలో ఓటుహక్కును వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్లు



కామారెడ్డి పట్టణంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన మహిళా ఓటర్లు


కామారెడ్డిలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల ఆదర్శ పోలింగ్ కేంద్రం


కామారెడ్డిలో ఏర్పాటు చేసిన మహిళల ఆదర్శ పోలింగ్ కేంద్రం



బాన్సువాడలోని కోనా బాన్సువాడ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు